క్లుప్తంగా

గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి



బుచ్చినాయుడుకండ్రిగ: గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం తప్పనిసరని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు చెంచులక్ష్మి, యమున తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న వైఎస్సార్ పౌష్టికాహారంపై శనివారం కుక్కంబాకం అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారంలోని అన్ని రకాల పోషకాలు తల్లి, బిడ్డకు అందుతాయని, రక్తహీనత లోపాన్ని నివారించవచ్చని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్త ప్రసూన, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు



ఆక్రమణలు తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఏర్పేడు: స్థానిక పంచాయతీ పరిధిలోని అశోక్ నగర్‌కు వెళ్లే మార్గంలో శనివారం పంచాయతీ భూముల ఆక్రమణలను తొలగించారు. ఏర్పేడు గాండ్లవీధి నుంచి అశోక్‌నగర్‌కు వెళ్లే రోడ్డు ఆక్రమణకు గురైనట్లు అశోక్‌నగర్ గ్రామస్తుల ఫిర్యాదు చేశారు. సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు రోడ్డు స్థలం సర్వే చేపట్టారు. ఆక్రమణలు గుర్తించి జేసీబీతో తొలగించారు. వార్డు సభ్యులు తిరుమలరావు, గాలి రవి, బాలాజీ, గురవమ్మ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అసలే ఇరుకు.. ఆపై పార్కింగ్



జయరామరావువీధిలో ట్రాఫిక్

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని భేరివారి మండపం నుంచి జయరామరావు వీధి అత్యంత ఇరుకైన రోడ్డు. ఈ మార్గం గుండా తిరుపతికి వెళ్లే బస్సులు ఇతర వాహనాలు వెళుతుంటాయి. ఈమార్గంలో మూడు బ్యాంకులు ఉన్నాయి. ఇక కొన్ని దుకాణాల వద్ద సరుకులను దించుకునే వాహనాలు ఎపుడు పడితే అపుడు పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అంతే కాకుండా ఈ మార్గం వన్‌వే అయినా ఎదురుగా ఆటోలు, ఇతర వాహనాలు వస్తుండడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పోలీసు అధికారులు స్పందించి రద్దీ వేళల్లో వాహనాలు పార్కింగ్ చేయకుండా, వన్‌వే అమలు అయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు

పిచ్చాటూరు: మండలంలోని రెప్పాలపట్టు మినీ అంగన్‌వాడీ వర్కర్ పోస్టుకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ శోభారాణి శనివారం తెలిపారు. ఈ పోస్టును ఎస్టీ మహిళకు కేటాయించినట్లు వెల్లడించారు. స్థానికంగా ఉంటూ, 10వ తరగతి ఉత్తీర్ణురాలై ఉండాలని, జూలై 1, 2023 నాటికి 21 సంవత్సరాలు పూర్తయి ఉండాలన్నారు. ఈ నెల 11వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

నాగలాపురం మండలంలో..

నాగలాపురం: మండల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తునట్లు ఐసీడీఎస్ సీడీపీఓ శోభారాణి తెలిపారు. జానికాపురం (ఎస్సీ) ఎస్ఎస్‌పురం (ఓసీ), సురుటుపల్లి (ఓసీ) ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి పాసై, 35 సంవత్సరాల లోపు స్థానికులైన వివాహితులు అర్హులని తెలిపారు. ఈనెల 11వ తేదీ లోపు దరఖాస్తులను ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

తిరుచ్చిపై ప్రసన్నుడి వైభవం



పుత్తూరు రూరల్: టీటీడీ అనుబంధంలో అప్పలాయగుంటలో ఉన్న శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం శనివారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవతో స్వామి వారిని మేల్కొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. శ్రావణ మాసం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ఉభయ నాంచారుల సమేతంగా ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను పట్టు పీతాంబరాలు, స్వర్ణాభరణాలు, సుగంధ పరిమళభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం సర్వాలంకార భూషితుడైన శ్రీవారు ఉభయ దేవేరులతో తిరుచ్చి వాహనంపై కొలువుదీరి తిరువీధుల్లో విహరించారు.






వరదయ్యపాళెంలో అన్నదానం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు, తొట్టంబేడులో.., బీఎన్ కండ్రిగ: చీరలు పంపిణీ చేస్తున్న విద్యానాథరెడ్డి, నాగలాపురంలో..

పిచ్చాటూరులో..

జన బాంధవుడు వైఎస్సార్

సత్యవేడు: సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాతగా, పేదలకు గూడునిచ్చిన జనబాంధవుడిగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శనివారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సత్యవేడులో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనం గుండెల్లో సజీవంగా నిలచిన మహానేత వైఎస్సార్ అన్నారు. సత్యవేడులో రాజన్న జ్ఞాపకాలు కనిపిస్తున్నాయని.. సత్యవేడులో నిరుద్యోగ సమస్య తీర్చేందుకు శ్రీసిటీ తీసుకొచ్చారని, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాల మంజూరు చేశారన్నారు. రైతాంగ అభివృద్ధికి ఉబ్బల మండుగు, భూపతేశ్వరకోన ఆధునికీకరించారని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కె.సుశీల్ కుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కె.చంద్రశేఖర్ రెడ్డి, సురుటుపల్లె ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి, జిల్లా నాయకులు మస్తానీ, పార్థిబన్, సచివాలయ కన్వీనర్ బి. సోమశేఖర్, పట్టణ అధ్యక్షుడు మునికృష్ణయ్య, నాయకులు శ్యాం ప్రసాద్ రెడ్డి, ఎంపీరవి, పునిదకుమార్, ఏ. రవిరెడ్డి, జీ.శేఖర్, షీలా, రాబిన్, రమణయ్య రాబర్ట్, శ్రీరాములు రెడ్డి, చిన్నబ్బ, టెంకాయల కృష్ణయ్య, పళణి, తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సేవలు చిరుస్మరణీయం

నారాయణవనం: దేశానికే మార్గదర్శకంగా నిలిచిన ప్రజా సేవల రూపకర్త మహానేత రాజశేఖరరెడ్డి సేవలు చిరుస్మరణీయమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పేదలకు, పార్టీ శ్రేణులకు అల్పాహారాన్ని అందజేశారు. జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్ కుమార్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సుద ర్శనరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సారకాయలు, జేసీఎస్ కన్వీనర్ కోనేటి బాబు, ఎంపీటీసీ సభ్యు లు, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వాడవాడలా రాజన్న వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. కొండలచెరువులో మాజీ సర్పంచ్ పళణిరెడ్డి తదితరులు రాజన్న చిత్రపటానికి నివాళులర్పించి, పండ్లు పంపిణీ చేశారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

వరదయ్యపాళెం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నాయుడు దయాకర్‌రెడ్డి అన్నారు. వరదయ్యపాళెం పంచాయతీ కార్యాలయ ఆవరణలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకున్నారు. పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అన్నదానం చేశారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పాల సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు బందిల సురేష్, శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్టు బోర్డు మెంబర్ పెద్దిరెడ్డి మల్లికార్జునరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు సిద్దిక్, వక్ఫ్ బోర్డు కార్యదర్శి లతీఫ్, సోషల్ మీడియా కో-కన్వీనర్ శోభన్ యాదవ్, బీసీ సెల్ కన్వీనర్ వీరభద్రం, మహిళా నేతలు కవిత, బుజ్జమ్మ పాల్గొన్నారు.

తొట్టంబేడు మండలంలో..

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): తొట్టంబేడు మండలంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్ చిత్రపటానికి పలు ప్రాంతాల్లో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొట్టంబేడు పీఏసీఎస్ కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ మణినాయుడు ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. డైరెక్టర్లు యర్ర భక్తవత్సలం, ప్రభాకర్, సీఈవో చిరంజీవిరెడ్డి, శీను, సోషల్ మీడియా కన్వీనర్ కేతినేని వెంగళరావు పాల్గొన్నారు. మండలంలోని శివనాథపురం పంచాయతీ జగనన్న కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలను సామాన్య ప్రజలకు చేరువ చేసిన మహనీయుడుని కొనియాడారు. కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర కార్యదర్శి కె.భరత్‌రెడ్డి, వీసీ వెంకటయ్య, నాయకులు ధనశేఖర్, మునిశేఖర్,రమేష్, తులసి పాల్గొన్నారు.



సత్యవేడు: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం, నాయకులు

నాగలాపురం మండలంలో..

నాగలాపురం: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ అపరంజిరాజు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయని తెలిపారు. సర్పంచ్ సుధా చిన్నదొరై, సచివాలయ కన్వీనర్ మోహన్ మొదలియార్, ఎంపీపీ సింధూ శ్యామ్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ఎల్.సురేష్, కార్మిక విభాగం నేత ఎస్ఎం. సురేష్, వైస్ ఎంపీపీ కుమారి, వైస్ సర్పంచ్ సునీత హరిబాబు, నాయకులు దేశన్, చిరంజీవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల హృదయాల్లో దేవుడిగా చిరస్థాయిగా నిలిచి పోయారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అరణి విద్యానాథరెడ్డి తెలిపారు. నీర్పాకోట గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అన్నదానం చేసి, చీరలను పంచారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మణినాయుడు, ఎంపీపీ మేకలసుబ్బలక్ష్మి, నాయకులు అజయ్‌కుమార్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, హరిబాబు, సంజీవయ్య, చలపతి, దేవదాసురెడ్డి, మునస్వామి, భాస్కరయ్య, శంకరయ్య, తులసి తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: స్థానిక వైఎస్సార్ జంక్షన్ లోని మహానేత విగ్రహానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి, కర్పూర హారతులతో ఘనంగా నివాళులర్పించారు. అన్నదానం చేశారు. మండల కన్వీనర్ కేటీ హరిశ్చంద్రా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కేవీ భాస్కర్ నాయుడు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కేవీబీపురంలో..

కేవీబీపురం: మండల కేంద్రంలోని వైస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండలకన్వీనర్ గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.ఈసందర్భంగా వైఎస్సార్ సేవలను పార్టీ నేతలు కొనియాడారు.



నారాయణవనంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం



పిచ్చాటూరు: వైఎస్సార్‌కు నివాళి



నారాయణవనం : కొండలచెరువులో..



కేవీబీపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం




శ్రీకాళహస్తి: అన్నదాన కార్యక్రమంలో ముక్కంటి ఆలయ చైర్మన్ శ్రీనివాసులు, నాయకులు, రేణిగుంట: నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రేణిగుంట: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు దేశ చరిత్రలోనే చిరస్మరణీయమని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా శనివారం రేణిగుంట ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. వైఎస్సార్ అమర్ రహే అంటూ నినదించారు. ఆయన మాట్లాడుతూ మహానేత దూరమై 14ఏళ్లు గడుస్తున్నా ఆయన రూపం ఇంకా అందరి గుండెల్లో చిరస్థాయిగా ఉందన్నారు. ఆయన ఆశయ సాధన దిశగా ముఖ్యమంత్రి జగనన్న పేదల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పాలన జరుగుతుంటే చంద్రబాబు నాయుడు మళ్లీ అవే పథకాలను మినీ మేనిఫెస్టో పేరుతో విడుదల చేసి 'మీ భవిష్యత్తుకు నాది భరోసా' అంటూ మరోసారి వంచించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాత, పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషం, కోఆప్షన్ సభ్యుడు సుభాన్‌రాజ, ఎంపీటీసీ సభ్యుడు శశికిరణ్, నాయకులు రహీం, శంకర్‌రెడ్డి, గిరిరెడ్డి, ఖదీర్, యోగేశ్వరరెడ్డి, లోకేశ్వరి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఎమెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణంలోని బాబుఅగ్రహారం కూడలి వద్ద ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అన్న దానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ఆయన వేసిన ప్రతి అడుగు అభివృద్ధికి మెట్టుగా మారిందని చెప్పారు. దూరదృష్టితో ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేక నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపిందని, ఎందరో ఇంజినీర్లు, డాక్టర్లు అయ్యారని తెలిపారు. ఆరోగ్యశ్రీద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందించారని చెప్పారు. ఆయన తనయుడు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి తండ్రిబాటలో నడుస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గుమ్మడి బాలకృష్ణయ్య, చిట్టివేలు జయగోపాల్, చల్లా జయరామయ్య, పల కృష్ణయ్య, మధురెడ్డి, యతిరాజులు, సాధన మున్నా, గణేష్, బుల్లెట్ జయశ్యామ్, చింతామణి పాండు, కొల్లూరు హరినాథ్‌నాయుడు, కంఠా ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పేడు : ఎండీపుత్తూరులో..

ఏర్పేడు మండలంలో..

ఏర్పేడు : మండలంలో దివంగతనేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఏర్పేడులో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, అంజిమేడులో సర్పంచ్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, కన్నలి మోహన్‌రెడ్డి, లోకనాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, బందారుపల్లి, ఆమందూరులో వైస్ ఎంపీపీలు జనార్దన్‌రెడ్డి, శ్రీనివాసులు, పాపానాయుడుపేటలో సర్పంచ్ లలిత, మాజీ సర్పంచ్ తంబా సుబ్రమణ్యం, అర్జున్‌బాబు, పాతవీరాపురంలో గురవారెడ్డి, ఎండీపుత్తూరులో సర్పంచ్ మోహనప్రియ, మర్రిమందలో సుధీర్‌కుమార్, కొత్తవీరాపురంలో మురుగన్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏర్పేడులో 590 మంది పేదలకు అన్నదానం చేశారు. కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రమ ణయ్య యాదవ్, నాయకులు రాజారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బాబు, దామోదరంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏర్పేడు: అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్సీసిపాయి సుబ్రమణ్యం, కిషోర్‌రెడ్డి

సంక్షేమమే ప్రభుత్వ అజెండా



కొత్తగా మంజూరైన పింఛన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

సత్యవేడు: రాష్ట్రంలో పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగుతోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాల ఆవరణలో కొత్తగా మంజూరైన పింఛన్లను 146 మందికి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పార్టీలు, కులాల కతీతంగా ఏడాదికి రెండు సార్లు పింఛన్లు పంపిణీ చేస్తోందని తెలిపారు. గత టీడీపీ పాలనలో పింఛన్ కావాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదన్నారు. ప్రతి నెల 1వ తేదీనే పింఛన్ సొమ్ము టంచన్‌గా అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. అవ్వాతాతలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ సొమ్ము పెంచుకుంటూ వస్తున్నారన్నారు. మండలపరిధిలో ఏఎం పురంలో 4, ఆంబాకంలో 11, ఆరూరులో 6, చెరివిలో 15, దాసుకుప్పంలో 19, ఇరుగుళంలో 06, కాళమనాయుడుపేటలో 13, కన్నావరంలో 6, మదనంబేడులో 3, పీవిపురంలో ఒకటి, పెద్ద ఈటిపాకంలో 6, రాజగోపాలపురంలో 10, సత్యవేడులో 43, శిరుణంబూదూరులో 3 వంతున కొత్తగా పింఛన్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు పి.విజయలక్ష్మి, తహసీల్దార్ షేక్ జరీనా, మండల కన్వీనర్ కె.సుశీల్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి కె.చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



తొట్టంబేడు: పింఛన్ అందజేత

కొత్త పింఛన్ల పంపిణీ

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): తొట్టంబేడు సచివాలయం–2లో శనివారం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

అనారోగ్యంలో పింఛన్ ఆసరా ఇచ్చింది

నారాయణవనం: వైఎస్సార్ పెన్షన్ కానుక కొండంత ఆసరాను ఇచ్చిందని అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి రుయాలో చికిత్స పొందుతున్న పాంచాలమ్మ అన్నారు. శనివారం ఉదయం 8 గంటలకే తన పరిధిలోని లబ్ధిదారులకు వలంటీర్ అశ్వద్ధామ పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం సొంత ఖర్చులతో తిరుపతికి వెళ్లి పాంచాలమ్మకు పెన్షన్‌ను అందించి మానవత్వాన్ని చాటుకుని అధికారుల మన్ననలు పొందారు.



తిరుపతి రుయాలో పెన్షన్ అందిస్తున్న వలంటీర్ అశ్వద్ధామ

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న పింఛన్‌దారులు

ఏర్పేడు: మండలంలోని పాపానాయుడుపేటలో శనివారం సర్పంచ్ లలిత ఆధ్వర్యంలో నూతనంగా పింఛన్ మంజూరైన లబ్ధిదారులు సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. సెప్టెంబరు నెలకు నూతనంగా పంచాయతీ పరిధిలో 19 మందికి నూతన పింఛన్లు మంజూరయ్యాయి. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ లబ్ధిదారులు సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మాజీ సర్పంచ్ తంబా సుబ్రమణ్యం, నాయకులు కరుణాకరన్, ఎస్ఎస్‌చంద్ర పాల్గొన్నారు.

జన సైనికుల అత్యుత్సాహం



ఫ్లెక్సీలు కట్టడంతో నేలకొరిగిన మొక్కలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో పవన్ కల్యాణ్ జన్మదినం సందర్భంగా జనసైనికులు అత్యుత్సాహం చూపారు. స్వర్ణముఖి నది బ్రిడ్జిపై మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన మొక్కలకు ఫ్లెక్సీలను కట్టారు. గాలికి ఊగడం వల్ల ఫ్లెక్సీలు చిరగడంతో పాటు మొక్కలన్నీ నేలవాలాయి. సుమారు రెండు సంవత్సరాలుగా పెరిగిన మొక్కలన్నీ ధ్వంసం కావడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం అయ్యింది.

వరదయ్యపాళెంలో భారీ వర్షం



వరదయ్యపాళెంలో కురుస్తున్న వర్షం



బీఎన్ కండ్రిగ : నీర్పాకోటలో నేలవాలిన వరి పంట

వరదయ్యపాళెం: మండలంలో శనివారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొద్ది రోజులుగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఈ వర్షం చల్లదనాన్నిచ్చింది. వ్యవసాయ పనులకు ఈ వర్షం ఎంతో అనుకూలమని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పొలాల్లో దుక్కి పనులకు ప్రారంభించవచ్చని చెబుతున్నారు. ఉరుముల వర్షం కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మండల కేంద్రంలో రోడ్లు జలమయమయ్యాయి.

బీఎన్‌కండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ : మండలంలో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరి పంట దెబ్బతింది. నీర్పాకోట, కాంపాళెం, కుక్కంబాకం, కనమనంబేడు, గ్రామాల్లోని సుమారు 150 ఎకరాల్లోని పంట నీట మునిగాయి. కోత దశకు చేరుకున్న వరిపంట అకాల వర్షంతో నేలకొరిగింది.